# కళ్యాణమస్తు

..మీ జీవిత భాగస్వామి ఎంపికలో ఆత్మీయ బంధువు

## శ్రీ సౌభాగ్య మ్యారేజ్ బ్యూరో



రెడ్డి వధూవరులకు ప్రత్యేకంగా చూడబడును మరియు అన్ని కులముల పెండ్లి సంబంధములకు సంప్రదించండి:
16 Year's Experience
Dr. Smt. Konala Bhagyalakshmi Reddy, Astrologer,
Ex:Telangana Marriage Bureau Association.
H.O.: షాప్ నెం.48, HMDA కాంప్లెక్స్, తార్నాక, హైదరాబాద్
B.O.: Opposite Sai Baba Temple, Dilsukhnagar,
Whatsapp: 9866044439

### వధువు కావలెను

★రెడ్డి:26 Yrs, 6 Ft, B.Tech., MS, SWE, USA, 200K P/A, 100 Cr. ప్రాపర్టీ గల వరుడికి తగిన వధువు కావలెను. 9030315599

★రెడ్డి:26 Yrs, 5'9", M.Tech, IIT, Sr.Design Engineer, Bangalore, 27 Lakhs P/A గల వరుడికి తగిన వధువు కావలెను. 9246960888

★క్షత్రియ:28 Yrs, 5'10", B.Tech, SWE, Hyd, 20 Lakhs P/A, 10 Cr. ప్రాపర్టీ గల వరుడికి తగిన వధువు కావలెను. 9701960229

★కాపు:28 Yrs, 5'10", B.Tech., (NIT) SWE, Bangalore, 30 Lakhs P/A గల వరుడికి తగిన వధువు కావలెను. 9010051444

★మున్నూరుకాపు:27 Yrs, 5'8", B.Tech, SWE, Hyd, 18 Lakhs P/A గల వరుడికి తగిన వధువు కావలెను. 7207930999

★గౌడ్:28 Yrs, 6 Ft, B.Tech, Own Business, Hyd, 100 Cr. ప్రాపర్టీ గల వరుడికి తగిన వధువు కావలెను. 9248064777

★నాయీబ్రాహ్మిణ్: 28 Yrs, 5'7", B.Tech, SWE, Hyd, 25 Lakhs P/A గల వరుడికి తగిన వధువు కావలెను. 7207930999

★హిందూ-మాల: 28 Yrs, 5'11', B.Tech., SWE, Hyd, 12 Lakhs P/A గల వరుడికి తగిన వధువు కావలెను. 9248064777

★ హిందూ-మాదిగ: 27 Yrs, 5'9", B.Tech, SWE, Hyd, 60,000/- PM గల వరునికి తగిన వధువు కావలెను. 9701960229

★ 2nd Match-రెడ్డి:34Yrs, 5'10", B.Tech., SWE, Hyd, 14 Lakhs P/A 10 Cr. ప్రాపర్టీ గల వరునికి వధువు కావలెను. 9030315599

### వరుడు కావలెను

★ రెడ్డి:26 Yrs, 5'6", B.Tech, MS, USA, SWE, 140K P/A, 30 Cr. ప్రాపర్టీ గల వధువుకు తగిన వరుడు కావలెను. (Now in India) 9030315599

★రెడ్డి:25 Yrs, 5'5", B.Tech, SWE, Hyd, 15 Lakhs P/A, 15 Cr. ప్రాపర్టీ గల వధువుకి తగిన వరుడు కావలెను. 9246960888

★కాపు:24 Yrs, 5'5", B.Tech., SWE, 20 Lakhs, Well Settled గల వధువుకు వరుడు కావలెను. 9701960229

★మున్నూరుకాపు:26 Yrs, 5'5", B.Tech, SWE, Hyd, 10 Lakhs P/A గల వధువుకు తగిన వరుడు కావలెను. 9010051444

★గౌడ్:24 Yrs, 5'5", B.Tech, SWE, Hyd, 21 Lakhs P/A గల వధువుకు వరుడు కావలెను. 9248064777

★యాదవ:25 Yrs, 5'4", B.Tech SWE, Hyd, 70,000/- P/M గల వధువుకు తగిన వరుడు కావలెను. 7207930999

★Caste No Bar:26 Yrs, 5'4", B.Tech, SWE, Hyd, 27 Lakhs P/A, Well Settled (Only Dauther) వధువుకి తగిన వరుడు కావలెను. 9246960888

★Hindu-మాల: 27 Yrs, 5'3" B.Tech, Sr. Design Engineer, Bangalore, 20 Lakhs P/A గల వధువుకు తగిన వరుడు కావలెను. 9701960229

★Hindu-మాదిగ: 26 Yrs, 5'4", M.Tech, SWE, Hyd, 10 Lakhs P/A గల వధువుకి తగిన వరుడు కావలెను. 9010051444

★మున్నూరుకాపు-Caste No Bar-2nd Match: 38 Yrs, 5'3", MBA, SWE, Hyd, 10 Lakhs P/A గల వధువుకు తగిన వరుడు కావలెను. 9030315599

### వేదికలు

★ ఫ్రీ*: అన్ని కులముల/మొదటి/రెండవ/లేటు...వధువు*/వరుల వివాహ సంబంధములకై మీ ఫోటో, బయోడేటా, మా వాట్సాప్ నెంబరు (9291503949)కు పంపించగలరు. ''మా సేవ'' మ్యారేజ్ బ్యూరో (Since 1998) Ph: 9291503949

★ Sri Shakti Ganesh Marriage Bureau. Events,Catering (ALL HINDU CASTES) Ph: 7095422426, 9705490653

### వధువు కావలెను

★CASTE NO BAR:46 Years, Divorced, 5'5", Finanacially Well Settled, Working in MNC, Monthly Salary Rs.1,50,000/- Looking Bride for Suitable decent Family. Direct: 9696756789

4 లైన్ల ప్రకటనకు 500/- (+ GST అదనం) ప్రతి అదనపు లైనుకు 125/-
9848077857


# మా భూములిచ్చేదే లేదు

- ఆరెపల్లిలో బైపాస్ రోడ్డు సర్వేను అడ్డుకున్న రైతులు
- మాకు సమాచారం లేకుండా ఎలా వచ్చారంటూ ఆగ్రహం
- అన్నదాతల ఆందోళనతో వెనుదిరిగిన అధికారులు



బైపాస్ రోడ్డు సర్వేను అడ్డుకుంటున్న రైతులు

కాశీబుగ్గ, డిసెంబర్ 21 : రెండు పంటలు పండే తమ విలువైన భూములను బైపాస్ రోడ్డు కోసం ఎట్టి పరిస్థితుల్లో ఇచ్చేది లేదంటూ రైతులు తేల్చిచెప్పారు. తమకు ఎలాంటి సమాచారం లేకుండా సర్వేకు ఎలా వస్తారంటూ అధికారులను నిలదీశారు. బైపాస్ రోడ్డులో భూములు, నివాస స్థలాలు కోల్పోతున్న రైతులు, బాధితులు ఆందోళన చేయడంతో పాటు అధికారులతో వాగ్వాదానికి దిగి సర్వేను అడ్డుకోవడంతో చేసేదేమీ లేక వారు వెనుదిరిగారు. ఈ ఘటన గ్రేటర్ వరంగల్‌లోని 3వ డివిజన్ ఆరెపల్లి శివారులోని కొత్తపేట క్రాస్‌రోడ్డు వద్ద శనివారం చోటుచేసుకుంది. ఇందుకు సంబంధించిన వివరాలిలా ఉన్నాయి. ఆరెపల్లి శివారులోని ఇస్కాన్ టెంపుల్‌కు సమీపంలో జాతీయ రహదారి 163ని అనుసంధానం చేస్తూ ఇన్నర్ రింగ్ రోడ్డు (ఐఆర్ఆర్)ను కుడా మాస్టర్ ప్లాన్ 2041లో ప్రతిపాదించారు. మళ్లీ పైడిపల్లి నుంచి ఆరెపల్లి మీదుగా కొత్తపేట క్రాస్ రోడ్డు వరకు మరొక బైపాస్ రోడ్డును ప్రతిపాదించారు. దీంతో తమ విలువైన పంట పొలాలను నష్టపోతున్నామని, మాజీ ఎమ్మెల్యే, ఒక స్కూల్, ఆస్పత్రి యజమాని, కొందరు రాజకీయ నేతలు, వ్యాపారులకు మేలుచేసేలా బైపాస్ రోడ్డును పొలాల మధ్య నుంచి వేయడానికి ప్రయత్నిస్తున్నారని రైతులు ఆరోపించారు. ఐఆర్ఆర్ నుంచి ఓఆర్ఆర్‌కు అనుసంధానం చేస్తూ బైపాస్ రోడ్డును నిర్మిస్తామని కుడా అధికారులు చెబుతున్నారని, కానీ, ఓ ఆస్పత్రి వెనుక నుంచి సుమారు 90 డిగ్రీలు వంకరగా అశాస్త్రీయంగా జాతీయ రహదారికి కలిపే ప్రయత్నం చేయడం అనేక అనుమానాలకు తావిస్తున్నదన్నారు. గతంలో విడుదల చేసిన సర్వే నంబర్లతో కూడిన భూ సేకరణ జాబితా ప్రకారం కాకుండా కొత్తగా రెండుసార్లు మార్కింగ్‌ను మార్పు చేయడం వెనుక అధికారుల అవినీతి దాగుందని రైతులు ఆరోపిస్తున్నారు. ఆరెపల్లి, పైడిపల్లి, కొత్తపేట రైతులు, స్థలాలు కోల్పోతున్న బాధితులు పాల్గొన్నారు.

## అర్హులందరికీ న్యాయం చేస్తాం : కలెక్టర్

- 'నమస్తే తెలంగాణ' కథనానికి స్పందన

జనగామ చౌరస్తా, డిసెంబర్ 21: ఇందిరమ్మ ఇళ్ల సర్వే జాబితాలో జనగామ జిల్లాలోని అర్హుల పేర్లు గల్లంతు కావడంపై బాధితులు తీవ్ర ఆవేదన చెందారు. ఈ మేరకు వారి గోడుపై 'నమస్తే తెలంగాణ'లో శుక్రవారం 'జాబితాలో అర్హులకు చోటేది? శీర్షికన ప్రచురితమైన కథనానికి కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా స్పందించారు. పేర్లు లేని వారు ప్రజాపాలన కేంద్రాల్లో మరోసారి దరఖాస్తు చేసుకోవాలన్నారు. అర్హులకు న్యాయం జరిగేలా చూస్తామన్నారు. ఇదే అంశంపై స్పందించిన మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు జనగామ పట్టణంలోని 30 వార్డుల్లో ఉన్న వార్డు ఆఫీసర్లు లేదా ఎన్యుమరేటర్లకు బాధితులు తమ వివరాలు సమర్పించాలని కోరారు.

## తహసీల్ ఎదుట రైతు ఆత్మహత్యా యత్నం

దంతాలపల్లి, డిసెంబర్ 21: తాను కొనుగోలు చేసిన భూమిని మరో వ్యక్తికి పట్టా చేశారని ఆరోపిస్తూ శనివారం మహబూబాబాద్ జిల్లా దంతాలపల్లి తహసీల్దార్ కార్యాలయం ఎదుట పెట్రోల్ బాటిల్‌తో రైతు ఆత్మహత్యా యత్నం చేశాడు. బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని కుమ్మరికుంట్ల గ్రామానికి చెందిన ఐనాల ఓంశంకర్(దివ్యాంగుడు) 12 ఏండ్ల క్రితం ఇదే గ్రామానికి చెందిన ఓ వ్యక్తి దగ్గర వ్యవసాయ భూమిని కొనుగోలు చేశాడు. అప్పటి నుంచి కాస్తులో ఉండగా, ఇటీవల భూమి అమ్మిన వ్యక్తి మరణించడంతో అతడి భార్య మరొకరికి విక్రయించినట్లు తెలిసి కోర్టుకు వెళ్లాడు. కేసు నడుస్తుండగానే పూర్వపు తహసీల్దార్ సదరు వ్యక్తికి పట్టా చేశాడు. దీంతో అతడు మరికొందరిని తీసుకొచ్చి తమపై దాడికి పాల్పడుతున్నాడని బాధితుడు ఆవేదన వ్యక్తం చేశాడు. పెట్రోల్ బాటిల్‌తో ఆత్మహత్యా యత్నం చేసుకోగా అప్పటికే అక్కడికి చేరుకున్న పోలీసులు బాటిల్ తీసుకొని ఓంశంకర్‌ని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. దీనిపై తహసీల్దార్ చంద్ర రాజేశ్వర్‌ను వివరణ కోరగా ఈ సమస్య కోర్టులో ఉందని, తాము చేసేదేమీ లేదని, జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్లనున్నట్లు తెలిపారు.



ఆత్మహత్యా యత్నం చేసిన రైతు ఓం శంకర్‌తో మాట్లాడుతున్న తహసీల్దార్



పోస్టర్లను ఆవిష్కరిస్తున్న సీపీఎస్ యూనియన్ నాయకులు

## నేడు కాకతీ కదన భేరి

### సీపీఎస్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు జీవన్‌కుమార్

హనుమకొండ/మడికొండ, డిసెంబర్ 21 : కాకతీ కదన భేరి ఆదివారం నిర్వహిస్తున్నట్లు సీపీఎస్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు కందుల జీవన్‌కుమార్ తెలిపారు. ఇందుకు సంబంధించిన పోస్టర్‌ను శనివారం హనుమకొండ, కాజీపేట మీడియా పాయింట్‌లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నగరంలోని ఇస్లామియా కాలేజీ గ్రౌండ్‌లో ఉద్యోగ, ఉపాధ్యాయులతో భారీ బహిరంగ సభ ఏర్పాటు చేస్తామన్నారు. సీపీఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని నూతనంగా తీసుకొస్తున్న యూపీఎస్ విధానాన్ని వ్యతిరేకిస్తూ ఉద్యోగ, ఉపాధ్యాయులు కదిలి రావాలని పిలుపునిచ్చారు. ముఖ్య అతిథిగా రాష్ట్ర అధ్యక్షుడు గంగాపురం స్థితప్రజ్ఞ, ప్రధాన కార్యదర్శి కల్వల శ్రీకాంత్, కోశాధికారి నరేశ్‌గౌడ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు లింగమూర్తి, బుచ్చన్న హాజరవుతారని తెలిపారు. ఈ ఏకీకృత పెన్షన్ విధానం ఉద్యోగులను మోసగించి, కార్పొరేట్ల కడుపు నింపడానికి తీసుకొచ్చిందన్నారు. వరంగల్ జిల్లా అధ్యక్షుడు కొంపల్లి రవీందర్‌రెడ్డి, జనగామ జిల్లా అధ్యక్షుడు కాకాని లక్ష్మణమూర్తి, రాష్ట్ర, జిల్లా నాయకులు అఫ్జల్, కొండా శ్రీనివాస్, రాజేందర్, శ్రీనివాసరావు పాల్గొన్నారు.



*శనివారం సుదీర్ఘ రోజు రాత్రి ఉంటుందని వాతావరణ శాఖ అధికారులు చెప్పిన క్రమంలో సాయంత్రం 5.28 గంటలకే సూర్యుడు అస్తమించాడు. వాస్తవానికి 5.47 గంటలకు అస్తమించాల్సి ఉండగా, 19 నిమిషాల ముందే భానుడు వెళ్లిపోతున్న క్రమంలో ఈ అద్భుత దృశ్యాన్ని 'నమస్తే' క్లిక్‌మనిపించింది.* – స్టాఫ్ ఫొటోగ్రాఫర్ వరంగల్





